క్లుప్తంగా

దీపావళి వెలుగులు నింపాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆకాంక్షించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని బుధవారం ఆయన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఎల్‌ఓసీ అందజేసిన ఎంపీ



పత్రాలు అందజేస్తున్న రఘునందన్‌రావు

తొగుట(దుబ్బాక): మండలంలోని తుక్కాపూర్‌కు చెందిన చిక్కుడు ఒజయ్యా కుటుంబానికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు బుధవారం ఎల్‌ఓసీ పత్రాలను అందజేశారు. రెండు రోజుల క్రితం ఒజయ్యా తీవ్ర అస్వస్థతకు గురై పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి ఆపరేషన్ కోసం మంజూరైన రూ.2లక్షల ఎల్‌ఓసీని అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్రం, నాగరాజు ఉన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వానం



ఆహ్వాన పత్రం ఇస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరు కావాలని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బుధవారం రజక సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఉత్సవాలను వచ్చే నెల 22 నుంచి 26 వరకు నిర్వహించనున్నామని ఎమ్మెల్యేకు వివరించారు.

అభివృద్ధికి సహకరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నేతలు

దుబ్బాక: మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సూచన మేరకు సీడీఎంఏ(తెలంగాణ రాష్ట్ర కమిషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి) డాక్టర్ టీకే శ్రీదేవిని బుధవారం కలిసి విన్నవించినట్లు కౌన్సిలర్ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకుడు సంజీవరెడ్డి తెలిపారు. మున్సిపల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు.

చెక్‌డ్యామ్ పరిశీలన



డ్యామ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండలంలోని లింగాపూర్‌లో దెబ్బతిన్న చెక్‌డ్యామ్‌ను ఇరిగేషన్ అధికారులు బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, నాయకులు మహేందర్, రాంరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో దోషాలు ఉండొద్దు



మాట్లాడుతున్న ఎంఆర్‌ఓ చంద్రశేఖర్‌రావు

దౌల్తాబాద్(దుబ్బాక): రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాలో ఎలాంటి దోషాలు లేకుండా చూడాలని ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ సూచించారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఓ చంద్రశేఖర్‌రావు, ఎంపీఓ గఫూర్, ఏఎస్‌ఓ వినోద తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటఎడ్యుకేషన్: ముందస్తు దీపావళి సంబురాల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు



జగదేవ్‌పూర్(గజ్వేల్): పూలు అలంకరించి దీపాలు వెలిగిస్తూ..

దీపావళి.. వెలుగుల సందడి

ఘనంగా ముందస్తు వేడుక

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



హుస్నాబాద్: పాత వస్తువులను తీసుకుంటున్న రజిత



మిరుదొడ్డి(దుబ్బాక): బాణాసంచా కాలుస్తూ విద్యార్థుల సందడి



కాకతీయ స్కూల్‌లో ముందస్తు వేడుకలు

చీకటిని పారద్రోలి మన జీవితాల్లో వెలుగులు నింపే పండుగ దీపావళి. గురువారం జరుపుకోనున్న ఈ వేడుకను పురస్కరించుకొని అన్నిమండలాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం ముందస్తుగా నిర్వహించారు. సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థినులు రంగురంగుల పూలను అలంకరించి, దీపాలను వెలిగించి సందడి చేశారు. ర్యాలీ నిర్వహించి బాణసంచాపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అధిక కాలుష్యాన్ని వెదజల్లే టపాసులను కాల్చవద్దని కోరారు. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

పకడ్బందీగా నిర్వహించండి

తహసీల్దార్ సంజీవ్ కుమార్

దుబ్బాకటౌన్/మిరుదొడ్డి(దుబ్బాక)/బెజ్జంకి(సిద్దిపేట)/సిద్దిపేటరూరల్/చేర్యాల(సిద్దిపేట)/కొండపాక(గజ్వేల్)/అక్కన్నపేట(హుస్నాబాద్): సమగ్ర ఇంటింట కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని దుబ్బాక తహసీల్దార్ సంజీవ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఐఓసీ కార్యాలయంలో సర్వే నిర్వహణపై మండలస్థాయి అధికారులు, ఎన్యూమరేటర్లకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ సమన్వయంతో సర్వేను విజయవంతం చేయాలన్నారు. 150 కుటుంబాలకు సర్వే నిర్వహిస్తున్నామని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సూచించారు. ఎంపీడీఓ భాస్కర్ శర్మ, మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కుమార్, ఎంపీఓ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మిరుదొడ్డి రైతువేదిక భవన్‌లో డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్ సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ గంగుల గణేశ్‌రెడ్డి, ఆర్‌ఐ రాజ్‌కుమార్, ఎంపీఓ జహూరొద్దీన్ పాల్గొన్నారు. బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్ నిర్వహించారు. ఎంపీఓ మంజుల, డిప్యూటీ తహసీల్దార్ గోపాల్ పాల్గొన్నారు. సిద్దిపేటరూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మురళీధర్‌శర్మ మాట్లాడారు. తహసీల్దార్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. చేర్యాల వీరభద్ర ఫంక్షన్‌హాల్‌లో తహసీల్దార్ సమీర్ హమీద్ ఖాన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్‌ఓ రామస్వామి, ఎంపీడీఓ మహబూబ్ అలీ, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఆర్‌ఐ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. కుకునూరుపల్లి మండలంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఆర్‌ఐ సత్యనారాయణ, ఎంపీఓ విష్ణు పాల్గొన్నారు. అక్కన్నపేట రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం, తహసీల్దార్ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకటౌన్: సర్వేపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సంజీవ్‌కుమార్

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం



చిన్నకోడూరు(సిద్దిపేట): రామంచలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న పీడీ జయదేవ్ ఆర్య

డీఆర్‌డీఏ పీడీ జయదేవ్ ఆర్య

చిన్నకోడూరు(సిద్దిపేట)/అక్కన్నపేట(హుస్నాబాద్)/తొగుట(దుబ్బాక)/దుబ్బాకరూరల్: చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆధైర్యపడొద్దని డీఆర్‌డీఏ పీడీ జయదేవ్ ఆర్య భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన మండల పరిధిలోని రామంచ, పెద్దకోడూరు, చిన్నకోడూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సీసీ శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకులు ఉన్నారు. అదేవిధంగా పెద్దకోడూరు, అల్లీపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం ఆంజనేయులు ప్రారంభించారు. అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అయిలయ్య, సీసీ రాజు, పంచాయతీ కార్యదర్శి సుభాష్, వీఓ అధ్యక్షులు శ్రీలత, మమత, వీఓఏ సంతోష, కవిత రైతులు తదితరులు పాల్గొన్నారు. తొగుట మండలంలోని గోవర్ధనగిరి, ఘనపురం, బండారుల్లి, చందాపూర్, వరదరాజుపల్లి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ మోహన్, సొసైటీ చైర్మన్ యాదగిరి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, ఏఈఓలు నాగార్జున, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. దుబ్బాకరూరల్ మండలం అక్బర్‌పేట-భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కైలాష్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కమలాకర్, దయాకర్‌రెడ్డి, ప్రభాకర్‌చారి, నవీన్, పరశురాములు, సిద్దిరాములు, కిషోర్, బాలు, కాళిదాస్, బాల్‌రాజ్, రాజు, భాను తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేట(హుస్నాబాద్): కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శివయ్య తదితరులు

రోడ్ల కోసం మోకాళ్లపై కూర్చొని నిరసన

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని పంతుల్‌తండా పంచాయతీలోని ఫిక్కునాయక్‌తండా, ధరావత్‌తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ తండా యువకులు బుధవారం మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా మండలాధ్యక్షుడు రైనా నాయక్ మాట్లాడుతూ తండాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, ప్రస్తుతం ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. వర్షాకాలంలో తండాల్లోని మట్టిరోడ్లపై నడవలేని దుస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందించడంలేదని వాపోయారు. సరైన రోడ్డుమార్గం లేక అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తండావాసులు కోరారు.



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న యువకులు

ఐకమత్యంతోనే గ్రామాల అభివృద్ధి

ఎస్‌ఐ అపూర్వరెడ్డి

సిద్దిపేటరూరల్/దుబ్బాకటౌన్/దౌల్తాబాద్(దుబ్బాక)/హుస్నాబాద్‌రూరల్: గ్రామాల్లోని అందరూ కుల, మతాలకు అతీతంగా ఐకమత్యంతో మెలగాలని సిద్దిపేట రూరల్ ఎస్‌ఐ అపూర్వరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని పుల్లూరు, సీతారాంపల్లి, నారాయణరావుపేట, లక్ష్మీదేవిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వరెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాములు, అంజిరెడ్డి పాల్గొన్నారు. దుబ్బాకటౌన్ పరిధిలోని రాయపోల్ మండలం గొల్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌ఐ భాను ప్రకాశ్, ఏఎస్‌ఐ కృష్ణంరాజు మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. దౌల్తాబాద్, ముబారస్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీరామ్ ప్రేమ్‌దీప్ మాట్లాడారు. కుల, మత భేదం లేకుండా జీవించాలని సూచించారు. ఏఎస్‌ఐ బిక్యా నాయక్, గిర్దావార్ ప్రభాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ యూనస్, మాజీ ఎంపీటీసీ తిరుపతి పాల్గొన్నారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామంలో రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ కులవివక్ష వీడి అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని చెప్పారు. ఏఎస్‌ఐ మల్లేశం, ఆర్‌ఐ రాజయ్య, కరీమ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



సిద్దిపేటరూరల్: మాట్లాడుతున్న ఎస్‌ఐ అపూర్వరెడ్డి

త్వరలో అందుబాటులోకి పత్తి యార్డు

మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి



మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న నరేందర్‌రెడ్డి తదితరులు

గజ్వేల్: గజ్వేల్‌లోని పత్తి మార్కెట్ యార్డును త్వరలోనే అందుబాటులోకి తెస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి చెప్పారు. కొత్తగా నిర్మించిన పత్తి యార్డును వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కార్యదర్శి జాన్‌వెస్లీతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేసి యార్డును అందుబాటులోకి తెస్తామని చెప్పారు. పత్తి కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభించి రైతులు నష్టపోకుండా చూస్తామని, రైతులను మోసగించాలని చూస్తే సహించేదిలేదని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ సూపర్ వైజర్ మహిపాల్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పోరాటాల వల్లే విద్యుత్ చార్జీలు రద్దు

హుస్నాబాద్/సిద్దిపేటజోన్: విద్యుత్ చార్జీల పెంపు రద్దుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీఆర్‌ఎస్ పార్టీ పోరాట ఫలితమేనని ఆ పార్టీ నాయకులు అన్నారు. అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం సంబరాలు జరుపుకొన్నారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, వైస్ చైర్‌పర్సన్ అనిత, మాజీ చైర్మన్ చంద్రయ్య, మాజీ ఎంపీపీ మానస, మధుకర్‌రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హరీశ్, కొండల్‌రెడ్డి ఉన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రభుత్వం దిగిరావడం బీఆర్‌ఎస్ పార్టీ విజయమని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్స్, పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరామ్ అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు బాణసంచాలు కాల్చి, స్వీట్స్ పంపిణీచేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీఏ మాజీ సభ్యుడు ఈర్షద్, కౌన్సిలర్లు మోహిజ్, లక్ష్మణ్, నాయకులు సోమిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

సిద్దిపేటఎడ్యుకేషన్: క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందుతాయని బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి అన్నారు. అండర్-19 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు అశోక్, గణేశ్, సిద్రపాతిమాను బుధవారం ఆయన అభినందించి, ధ్రువపత్రాలను అందజేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించిన క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇన్‌చార్జి అశోక్, స్టూడెంట్ కౌన్సిలర్ కనకచంద్రం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి నగేశ్, కోచ్ వెంకటేశ్, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణ, కౌసర్, విజయభాస్కర్, విఠల్, నవనీత, కొమురయ్య, దాసు, ఖుర్షిదా పాల్గొన్నారు.

'గౌరవెల్లి'ని అడ్డుకున్నది కాంగ్రెస్ నాయకులే

అక్కన్నపేట(హుస్నాబాద్): రైతుల చిరకాల కోరికైన గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయించి సాగునీరు ఇవ్వాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మాలోతు బీలునాయక్ డిమాండ్ చేశారు. అక్కన్నపేటలో బుధవారం వారు మాట్లాడుతూ గతంలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా అడ్డుపడింది కాంగ్రెస్ నాయకులేనని, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను విమర్శించడం సరి కాదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ అశోక్‌బాబు, చౌటపల్లి మాజీ సర్పంచ్ రమేశ్, రాంరెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య, దేవన్‌నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బందోబస్తు

కొండపాక(గజ్వేల్): మండలంలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని సార్లవాడలో ఓ వర్గానికి చెందిన ప్రార్థనా మందిరం వద్ద పోలీస్ బందోబస్తు బుధవారం కూడా కొనసాగింది. ఎలాంటి అనుమతులు లేకుండా 131సర్వే నంబరు భూమిలో ప్రార్థనా మందిర నిర్మాణాలు చేపట్టడంతో కొందరు వ్యక్తులు ఆ మందిర నిర్మాణాలపై ఆదివారం రాత్రి దాడిచేసి పాక్షికంగా ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఘటనా స్థలం వద్ద ఎలాంటి గొడవలు తలెత్తకుండా చూసేందుకు కుకునూరుపల్లి ఎస్‌ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులతో ఐదు రోజులుగా బందోబస్తు కొనసాగిస్తున్నారు. ఏఎస్‌ఐ పువర్ణతో పాటు సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు ఉన్నారు.